ChimataMusic.com

# మనసులోని మర్మమును తెలుసుకో..

**చిత్రం: నారి నారి నడుమ మురారి (1990)**

**పాడినవారు: S P  బాలు, P సుశీల**

**గీత రచయిత: వేటూరి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

మనసులోని మర్మమును తెలుసుకో..
నా మనసులోని మర్మమును తెలుసుకో॥

మానరక్షకా.. మరకతాంగ..
మానరక్షకా.. మరకతాంగ..

నా మనసులోని మర్మమును తెలుసుకో..
నా మనసులోని మర్మమును తెలుసుకో॥

మదనకేళిగ.. మరిగిపోక..
మదనకేళిగ.. మరిగిపోక..
నా మనసులోని మర్మమును తెలుసుకో॥

**చరణం 1:**

ఇనకులాబ్ధ నీవే గాని వేరెవరు లేరు.. దిక్కెవరు లేరు..
ఆనంద హృదయా.. మనసులోని మర్మమును తెలుసుకో॥

అనువుగాని ఏకాంతాన ఏ కాంతకైనా.. ఆ కాంక్ష తగున రాకేందు వదనా?
మనసులోని మర్మమును తెలుసుకో!!

**చరణం 2:**

మునుపు ప్రేమ గల దొరవై సదా తనువు నేలినది గొప్ప కాదయా..
మదిని ప్రేమకథ మొదలై ఇలా అదుపు దాటినది ఆదుకోవయా..

కనికరమ్ముతో ఈవేళ.. ఊ ఉ ఊ..
కనికరమ్ముతో ఈవేళ.. నా కరముబట్టు.. హా..
త్యాగరాజ వినుతా!!

మనసులోని మర్మమును తెలుసుకో..
నా మనసులోని మర్మమును తెలుసుకో!!

**చరణం 3:**

మరుల వెల్లువల వడినై.. ఇలా దరులు దాటితిని నిన్ను చేరగా..
మసక వెన్నెలలు ఎదురై.. ఇలా తెగువ కూడదని మందలించవా?

కలత ఎందుకిక ఈవేళ?? ఆ అ ఆ..
కలవరమ్ముతో ఈవేళ.. నా కరము వణికె..
ఆ.. ఆ..
ఆగడాల వనితా.. మనసులోని మర్మమును తెలుసుకో!!

మదనకీలగ.. మరిగిపోక..
మానరక్షకా.. మరకతాంగ..
నా మనసులోని మర్మమును తెలుసుకో!!